www.vishalabharati.com
epaper:vishalabharati.com

1 ANNIVERSARY

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి: 02, సంచిక: 02, సోమవారం, 23.10.2023







విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL PAGE
www.vishalabharati.com
epaper:vishalabharati.com
1 ANNIVERSARY
vishalabharathi Telugu Daily

సోమవారం, 23.10.2023, హైదరాబాద్




LUXURY LIVING IN THE

# Heart of the City

THE BODHIVRIKSHA

Welcome to our residence nestled in the vibrant heart of the city where you discover a luxurious sanctuary for families seeking the finest in living. Our 2 & 3 BHK residences epitomise luxury, complemented by a wealth of indulgent amenities, including two enchanting clubhouses. Elevate your lifestyle in the heart of the metropolis, where elegance meets urban living with The Bodhivriksha.

**2 & 3 BHK FLATS @ TSPA (APPA JUNCTION)**









| | | | | |
|---|---|---|---|---|
| 03 | 02 | 776 | 39,701 | 1294-1975 |
| TOWERS | CLUBHOUSES | NO. OF UNITS | SQ.FT CLUBHOUSE AREA | SQ.FT UNITS SIZES |

SHANTASRIRAM CONSTRUCTIONS
WHERE TRUST IS A TRADITION

+91 98499 55887

APPROVED hmda
TS RERA P02400003070

www.vishalabharati.com
epaper:vishalabharati.com

ANNIVERSARY 1

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

పాఠకులకు, ప్రకటన కర్తలకు, దసరా శుభాకాంక్షలు...

నేడు కార్యాలయానికి సెలవు.. మాదారపు రజని,మేనేజింగ్ డైరెక్టర్.

సంపుటి: 02, సంచిక: 02, సోమవారం, 23.10.2023




# బీజేపీ ఫస్ట్ లిస్ట్ వచ్చేసింది

## గజ్వేల్, హుజూరాబాద్ రెండు స్థానాల్లో బరిలో ఉన్న ఈటల

## రఘునందన్‌రావుకే దుబ్బాక టికెట్

విశాల భారతి, నేషనల్ బ్యూరో:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వర్గాలు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్న తెలంగాణ బీజేపీ అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. 52 మందితో అభ్యర్థుల ఫస్ట్ లిస్టు జాబితాను బీజేపీ అధిష్టానం ఆదివారం ప్రకటించింది. ఈ నెల 20న ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా సారధ్యంలోని భేటీ అయిన బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థుల తొలి జాబితా పేర్లకు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. తొలి జాబితాలో 12 మంది మహిళలకు టికెట్ కేటాయించారు. ఎస్సీలు 10, ఎస్టీలు ఆరుగురికి బీజేపీ టికెట్ కేటాయించింది. ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపురావుకు ఎమ్మెల్యే టికెట్లను కేటాయించింది. కరీంనగర్ నుంచి ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, కోరుట్ల నుంచి ధర్మపురి అర్వింద్, ఎంపీ సోయం బాపురావు బోథ్ నుంచి పోటీ చేయనున్నారు. గజ్వేల్, హుజూరాబాద్ రెండు స్థానాల నుంచి ఈటల రాజేందర్ బరిలో నిలవనున్నారు.







### ఎమ్మెల్యే రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేత.. గోషామహల్ నుంచి పోటీ

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై బీజేపీ సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో గతంలో గతేడాది ఆగస్టు 23న ఆయన్ను బీజేపీ సస్పెండ్ చేసింది. వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఆ పార్టీ ఆయనను ఆదేశించింది. దీంతో రాజాసింగ్ తన వివరణ ఇచ్చారు. ఆయన వివరణను పరిగణనలోకి తీసుకున్న బీజేపీ..

తాజాగా సస్పెన్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు భాజపా కేంద్ర క్రమశిక్షణ సంఘం సభ్య కార్యదర్శి, ఓం పాఠక్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే, తొలిజాబితాలో బీజేపీ అధిష్టానం రాజాసింగ్కు చోటు కల్పించింది. గోషామహల్ నుంచి ఆయనకు టికెట్ కేటాయించింది.



# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- పార్టీ నియోజకవర్గాల ఇంచార్జీలకు కేటీఆర్ దిశానిర్దేశం
- ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కీలక సూచనలు
- కాంగ్రెస్, బీజేపీలకు అభ్యర్థులే లేరని ఎద్దేవా
- కిషన్‌రెడ్డి వెన్నుచూపి పారిపోయారని వ్యాఖ్య
- సర్వేలన్నింటిలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన ఆధిక్యం

హైదరాబాద్,విశాలభారతి:

తెలంగాణ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్ది ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల సంగ్రామంలో దూసుకెళ్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ప్రచారం స్పీడును పెంచింది. సీఎం కేసీఆర్ ఇప్పటికే తొలి విడత ప్రచారాన్ని పూర్తిచేశారు. దసరా పండుగ తర్వాత రెండో విడత ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. మరోవైపు మంత్రులు కేటీఆర్, హరీష్ రావు కూడా ప్రచారంలో దూసుకెళ్తున్నారు. చేరికలతోపాటు.. ప్రచారం బాధ్యతలను కూడా మోస్తూ.. హ్యాట్రిక్ గెలుపుకోసం శ్రమిస్తున్నారు. ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్..

మిగతా 4వ పేజీలో

# 119 సీట్లలో టీడీపీ పోటీచేస్తుంది

- రాష్ట్రంలో బలమైన నాయకత్వం ఉంది
- బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు అగ్రవర్ణాల పార్టీలు
- టీడీపీకి అధ్యక్షుడిగా బీసీ బిడ్డ ఉన్నారు..
- తెలుగుదేశం బీసీల పార్టీ
- టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్






కాళేశ్వరం అవినీతిలో మొదటి దోషి

# కేసీఆర్ కుటుంబం

- నాణ్యతాలోపంతోనే మేడిగడ్డ ప్రమాదం
- సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌తో దర్యాప్తునకు డిమాండ్
- కేంద్ర హోంమంత్రి, గవర్నర్, ఈసీ విచారణకు ఆదేశించాలని వినతి
- కేటీఆర్, హరీశ్‌రావు తమతో కలిసి మేడిగడ్డకు రావాలని సవాల్
- నిప్పులు చెరిగిన తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



# బీజేపీ ఫస్ట్ లిస్ట్..

| | |
|---|---|
| సిర్పూర్ | పాల్వాయి హరీశ్ బాబు |
| బెల్లంపల్లి (ఎస్సీ) | అమరాజుల శ్రీదేవి |
| ఖానాపూర్ (ఎస్టీ) | రమేశ్ రాథోడ్ |
| ఆదిలాబాద్ | పాయల్ శంకర్ |
| బోథ్ (ఎస్టీ) | సోయం బాపూరావు |
| నిర్మల్ | ఆలేటి మహేశ్వర్ రెడ్డి |
| ముథోల్ | రామారావు పటేల్ |
| ఆర్మూరు | పైడి రాకేశ్ రెడ్డి |
| జుక్కల్ (ఎస్సీ) | టి.అరుణ తార |
| కామారెడ్డి | వెంకట రమణా రెడ్డి |
| నిజామాబాద్ అర్బన్ | సూర్యనారాయణ గుప్తా |
| బాల్కొండ | ఆలేటి అన్నపూర్ణమ్మ |
| కోరుట్ల | ధర్మపురి అర్వింద్ |
| జగిత్యాల | బోగ శ్రావణి |
| ధర్మపురి | ఎస్.కుమార్ |
| రామగుండం | కందుల సంధ్యారాణి |
| కరీంనగర్ | బండి సంజయ్ |
| చొప్పదండి (ఎస్సీ) | బొడిగె శోభ |
| సిరిసిల్ల | రాణి రుద్రమ రెడ్డి |
| మానకొండూరు( ఎస్సీ) | ఆరెపల్లి మోహన్ |
| హుజురాబాద్ | ఈటల రాజేందర్ |
| నర్సాపూర్ | మురళీ యాదవ్ |
| పటాన్‌చెరు | నందీశ్వర్ గౌడ్ |
| దుబ్బాక | రఘునందన్ రావు |
| గజ్వేల్ | ఈటల రాజేందర్ |
| కుత్బుల్లాపూర్ | కూన శ్రీశైలం గౌడ్ |
| ఇబ్రహీంపట్నం | నోముల దయానంద్‌గౌడ్ |
| మహేశ్వరం | అందెల శ్రీరాములు యాదవ్ |
| ఖైరతాబాద్ | చింతల రామచంద్రారెడ్డి |
| కార్వాన్ | అమర్‌సింగ్ |
| గోషామహల్ | రాజాసింగ్ |
| చార్మినార్ | మేఘారాణి |
| చాంద్రాయణగుట్ట | సత్యనారాయణ ముదిరాజ్ |
| యాకుత్‌పురా | వీరేందర్ యాదవ్ |
| బహదూర్‌పురా | నరేశ్‌కుమార్ |
| కల్వకుర్తి | తాల్లోజు ఆచారి |
| కొల్లాపూర్ | ఎ.సుధాకర్‌రావు |
| నాగార్జునసాగర్ | కంకణాల నివేదితారెడ్డి |
| సూర్యాపేట | సంకినేని వెంకటేశ్వరరావు |
| భువనగిరి | గూడూరు నారాయణరెడ్డి |
| తుంగతుర్తి | కడియం రామచంద్రయ్య |
| జనగామ | ఆరుట్ల దశమంత్‌రెడ్డి |
| స్టేషన్ ఘన్‌పూర్(ఎస్సీ) | డాక్టర్ గుండే విజయరామారావు |
| పాలకుర్తి | లేగ రామ్మోహన్‌రెడ్డి |
| డోర్నకల్ (ఎస్టీ) | భుక్యా సంగీత |
| మహబూబాబాద్ (ఎస్టీ) | జతోత్ హుస్సేన్ నాయక్ |
| వరంగల్ వెస్ట్ | రావు పద్మ |
| వరంగల్ ఈస్ట్ | ఎర్రబెల్లి ప్రదీప్‌రావు |
| వర్ధన్నపేట (ఎస్సీ) | కొండేటి శ్రీధర్ |
| భూపాలపల్లి | చందుపట్ల కీర్తిరెడ్డి |
| ఇల్లెందు (ఎస్టీ) | రవీందర్ నాయక్ |
| భద్రాచలం (ఎస్టీ) | కుంజా ధర్మారావు |



# 119 సీట్లలో టీడీపీ పోటీచేస్తుంది

- రాష్ట్రంలో బలమైన నాయకత్వం ఉంది
- బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు అగ్రవర్ణాల పార్టీలు
- టీడీపీకి అధ్యక్షుడిగా బీసీ బిడ్డ ఉన్నారు..
- తెలుగుదేశం బీసీల పార్టీ
- టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్

హైదరాబాద్,విశాలభారతి:

రాష్ట్ర ఎన్నికల్లో టీటీడీపి ప్రణాళికబద్ధంగా 119 సీట్లలో అభ్యర్థులను ప్రకటిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ.. తెలుగుదేశంలో నూతన నాయకులుగా తయారఅవుతున్నారన్నారు.అక్కడ, ఇక్కడ తప్పుడు సమాచారం ఇవ్వవద్దు.అందరం కలిసి కట్టుగా పార్టీని నిలబెట్టడానికి పనిచేద్దాం.గత సంవత్సర కాలంలో ఖమ్మం బహిరంగ సభ, ఇంటింటికి తెలుగుదేశం, ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 41 పార్టీ ఆవిర్భావ సభ, కరీంనగర్ శంఖారావం సభ,17 పార్లమెంట్ నియోజక వర్గాలలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు, మినీ మహానాడులు,ఇందిరా పార్క్ దర్నాచౌక్ వద్ద ప్రభుత్వ హామీలు వైఫల్యాలపై మహాధర్నా వంటి కార్యక్రమాలను నిర్వహించిన దని తెలిపారు. 119 నియోజకవర్గాలలో సైకిల్ గుర్తు బ్యాలెట్ పేపర్లలో ఉండాలనేది నా తపన.ఎన్నికలలో గెలుపు, ఓటములు ముఖ్యం కాదు. పోరాటం చేయాల్సిన నాయకుడు ఏ నిర్ణయం తీసుకున్నా దానికి మనమందరం కట్టుబడి ఉండాలని సూచించారు. జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని 44 రోజులుగా అక్రమంగా, అన్యాయంగా చంద్రబాబు అక్రమ అరెస్టుపై రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాక, దేశంలోనూ, ప్రపంచం లోనూ నిరసనలు తెలుపుతూనే ఉన్నారు. ఇతర పార్టీల వారూ బాబు అక్రమ అరెస్టులపై స్పందిస్తున్నారని తెలిపారు. విజన్-2020 ద్వారా చదువుకొని వృద్ధిలోకి వచ్చిన కుటుంబాలు చంద్రబాబు అక్రమ అరెస్టుపై బయటికి వచ్చి నిరసన తెలిపిన వారందరికీ మేము ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధికార ప్రతినిధులు ప్రేమ్ కుమార్ జైన్, టి. జోత్న, జాతీయ పార్టీ కార్యదర్శి కాసాని వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా..

పార్టీ నియోజకవర్గాల ఇంచార్జ్‌లతో హైదరాబాద్ జలవిహార్‌లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ల ఇంచార్జ్‌లకు పలు కీలక సూచనలు చేశారు. గెలుపే లక్ష్యంగా నేతలందరూ సమన్వయంతో పనిచేయాలంటూ దిశానిర్దేశం చేశారు. అందర్నీ కలుపుకోని వెళ్లాలని, ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదులుకోవద్దంటూ సూచించారు. అంతేకాకుండా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా చర్చించి పలు సూచనలు చేశారు.నవంబర్ 30న జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించబోతోందని కేటీఆర్ చెప్పారు. చేసిన అభివృద్ధిని, మేనిఫెస్టోని ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. కచ్చితంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తామని, .. బీజేపీకి అసలు అభ్యర్థులే లేరని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఎన్నికల్లో బీజేపీకి 100 స్థానాల్లో, కాంగ్రెస్‌కు 40 స్థానాల్లో అభ్యర్థులు లేరని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల రణరంగంలో కిషన్ రెడ్డి వెన్నుచూపి పారిపోయారని పేర్కొన్నారు. ఇటీవల వచ్చిన సర్వేలన్నీ కూడా బీఆర్ఎస్‌కు స్పష్టమైన ఆధిక్యత చూపాయంటూ కేటీఆర్ పేర్కొన్నారు. తమ గెలుపును ఆపలేరని.. కాంగ్రెస్ ఇచ్చే హామీలను ఎవ్వరూ నమ్మరని అన్నారు. సంస్కారం తమకు ఎవరూ నేర్పించాల్సిన అవసరం లేదని.. రేవంత్ కు తమకు చెప్పే అర్హత లేదంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసంటూ స్పష్టం చేశారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాలకుగాను ప్రతీ సెగ్మెంట్‌లో వార్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. రాష్ట్ర స్థాయిలో ఉన్న వార్ రూమ్‌లను కేటీఆర్, హరీశ్ పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు నియోజకవర్గాలవారీగా నివేదికలు తెప్పించుకుంటూ దిశానిర్దేశం చేస్తున్నారు. బూత్ స్థాయి నుంచే మెజార్టీ రావాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతీ ఓటు కీలకమేనని.. ఎవరినీ నిర్లక్ష్యం చేయకుండా కలుపుకొని పోవాలని కార్యకర్తలకు సూచించారు.

# దొర కమీషన్ల కక్కుర్తికి బరాజ్‌లే కుంగుతున్నాయి..

హైదరాబాద్,విశాల భారతి:

ఆసియాలోనే అతిపెద్ద ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందని, ప్రగల్బాలు , పెద్దఎత్తున ప్రచారం చేసుకున్న తెలంగాణ సర్కారు ఇప్పుడు అందులో భాగమైన మేడిగడ్డ లక్ష్మీబ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడం సీఎం కేసీఆర్ దొర కమీషన్లకు నిదర్శనమని వైఎస్సార్ టీపీ చీఫ్ షర్మిల ఆరోపించారు .ఆదివారం ఆమె ట్వీటర్ వేదికగా మాట్లాడుతూ.. లక్ష్మీబ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడం ఘటన స్థానికంగా ఆందోళన చెలరేగిందని . పిల్లర్లులోని 15వ పిల్లర్ నుంచి 20వ పిల్లర్ వరకు బ్రిడ్జి వంగి కనిపిస్తోందన్నారు . కమీషన్ల కక్కుర్తికి వల్ల పంప్ హౌజ్ లే కాదు.ఏకంగా బ్యారేజ్ లే కుంగుతున్నయన్నారు . ప్రాజెక్ట్ కట్టిన నాలుగేళ్లకే మేడిగడ్డ బ్యారేజీ కదిలిందంటే..మెగా లోపమేంటో,మెగా దోపిడేంటో మరోసారి తేటతెల్లమైందని స్పషం చేసారు . కాళేశ్వరం ప్రాజెక్ట్ నాసిరకం అని చెప్పడానికి ఇంతకంటే పెద్ద సాక్ష్యం మరోటి లేదన్నారు . లక్షకోట్ల ప్రజా ధనాన్ని కాజేశారనడానికి మేడిగడ్డ కుంగడమే ఒక నిదర్శనమన్నారు .



# కేసీఆర్ చేసిన రీ డిజైనింగ్ వల్లే కాళేశ్వరానికి నష్టం

- నాణ్యతాలోపం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ బ్రిడ్జి కుంగింది
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపణలు

విశాల భారతి, హైదరాబాద్:

సీఎం కేసీఆర్ చేసిన రీడిజైనింగ్ కాళేశ్వరం నష్టదాయకంగా మారిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి గుదిబండగా మారిందన్నారు. నాణ్యతా లోపం వల్లే మేడిగడ్డ బ్యారేజీ వంతెన కుంగిపోయిందని, డిజైన్లు తానే రూపొందించానన్న కేసీఆర్ ఇప్పుడెందుకు మాట్లాడరని భట్టి ప్రశ్నించారు. గతేడాది వరదల్లో పంపుహౌసులు మునిగి భారీగా నష్టం వాటిల్లిందని ఆయన విమర్శించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతం అని కేసీఆర్, కేటీఆర్ పదేపదే అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచానికే అద్భుతమని గొప్పలు చెప్పారు. రూ.30వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారు. తెలంగాణ ప్రజల సొమ్మును కేసీఆర్ గోదావరిలో పోశారు.'అని భట్టివిక్రమార్క విమర్శించారు.

# ఉత్తమ్ వర్సెస్ వీహెచ్

- ఉత్తమ్, కోమటిరెడ్డిలపై సంచలన వ్యాఖ్యలు
- తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన
- సూర్యాపేటలో బీసీ మీటింగ్ పెడుతా అంటే ఉత్తమ్ అడ్డుపడ్డాడు
- తాను పార్టీ మారను.. గాంధీ కుటుంబానికి వీరాభిమానిని
- గాంధీభవన్‌లో వి.హనుమంత రావు ప్రెస్‌మీట్



హైదరాబాద్,విశాలభారతి:

కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మళ్లీ పార్టీలో కుమ్ములాటలు మొదలయ్యాయి. తాజాగా మాజీ టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డిపై సీనియర్ నేత వి హనుమంత రావు సంచలన ఆరోపణలు చేశారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన వీహెచ్.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపైనా సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో తాను అంబర్‌పేట్ నుంచి గెలిచే మంత్రినయ్యానని గుర్తు చేసారు. అంబర్‌పేట్ అభివృద్ధి కోసం ఎన్నో పనులు చేసినట్టు చెప్పారు. ఇప్పుడు లక్ష్మణ్ యాదవ్ అంబర్ పేట టికెట్ అడుగుతున్నారని, గత ఎన్నికల్లో కోదండరాం గట్టిగా పట్టుబట్టారని, అధిష్ఠానం చెప్పడంతో వెనక్కి తగ్గినట్టు వివరించారు. ఇక ఇప్పుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి తన అంబర్ పేట్ సీటు వెంట పడినట్టు ఆరోపించారు. నూతి శ్రీకాంత్‌గౌడ్ అనే వ్యక్తిని తన మీదికి ఉత్తమ్ ఎగదోస్తున్నారని ఆరోపణలు చేశారు వీహెచ్. శ్రీకాంత్ అనే వ్యక్తి.. తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తప్పుడు కేసు పెట్టినట్టు గుర్తు చేసారు. అలాంటి వ్యక్తిని ఉత్తమ్ ఎంకరేజ్ చేయడం సరికాదని హెచ్చరించారు. తనపై దుష్ప్రచారం చేస్తున్నాడని ఉత్తమ్‌పై మండిపడ్డారు. గత ఎన్నికల్లో డబ్బులు తీసుకొని వెనక్కి తగ్గారని తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హనుమంతరావు డబ్బులు తీసుకునే వ్యక్తి కాదని గట్టిగా చెప్పారు. తాను డబ్బులకు అమ్ముడుపోతే సగం హైదరాబాద్ తనదే అయి ఉండేదన్నారు. సూర్యాపేటలో బీసీ మీటింగ్ పెడుతా అంటే ఉత్తమ్ పెట్టనీయలేదని చెప్పుకొచ్చారు. తాను పార్టీ మారనని.. గాంధీ కుటుంబానికి వీరాభిమానంటూ చెప్పారు. ఉత్తమ్.. తన మనుషులైన మహేశ్వర్‌రెడ్డి, గూడూరు నారాయణరెడ్డిని బయటకు పంపించాడని ఆరోపణలు చేశారు. జగ్గారెడ్డిని కూడా పార్టీ నుంచి పంపించే ప్రయత్నం చేస్తున్నాడని చెప్పుకొచ్చారు. పార్టీ మారుతున్నానని మీడియాలో ప్రచారం చేసుకొని... బ్లాక్ మెయిల్ చేసి పదవులు తెచ్చుకున్నాడని ఉత్తమ్‌పై ఆరోపణలు చేశారు. స్క్రీనింగ్ కమిటీలో ఉండి తమపై దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. ఇలాగే కొనసాగితే.. ఉత్తమ్ చేసిన పార్టీ వ్యతిరేక పనులను బయట పెడుతానని హెచ్చరించారు. తనకు, తన భార్యకు సీట్లు కావాలి కానీ, మా సీట్లు మాకు వద్దా అని ప్రశ్నించారు. అంబర్‌పేట సీటు తనదని, తనకు దక్కకుండా చేస్తే.. తాను కూడా ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట పడుతానని వీహెచ్ స్పష్టం చేశారు.



# స్టేట్ ఆఫీస్‌కు రాజాసింగ్

హైదరాబాద్,విశాలభారతి:

గోషామహల్ ఎమ్మెల్యేపై పార్టీ ఎట్టకేలకు సస్పెన్షన్ ను ఎత్తివేసింది. 14 నెలల పాటు సస్పెన్షన్ కు గురైన ఆయన ఎట్టకేలకు ఆదివారం నాంపల్లి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. సస్పెన్షన్ ఎత్తివేసిన తర్వాత తొలిసారి పార్టీ కార్యాలయానికి రావడంతో ఆయనకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయన అభిమానులు భారీగా స్టేట్ ఆఫీస్ కు తరలివచ్చారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు.

# పార్టీకి నష్టమని తెలిసినా.. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చాం

**మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి సంచలన వ్యాఖ్యలు**



విశాల భారతి, హైదరాబాద్:

పార్టీకి నష్టమని తెలిసినా ప్రత్యేక రాష్ట్రం ఇచ్చామని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం హైదరాబాద్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలోనే దేశాభివృద్ధి జరిగిందన్నారు. 1995 నాటికే ఐదు లక్షల గ్రామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ ఇచ్చిందన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడింది కాంగ్రెస్ నాయకులే జానారెడ్డి తెలిపారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని.. ప్రత్యేక రాష్ట్రం కోసం మేం పదవులు కూడా కోల్పోయామన్నారు. ఉపాధి హామీ, ఆహారభద్రత, సమాచార హక్కు చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ కాదా? అని జానారెడ్డి ప్రశ్నించారు. ఉచిత విద్యుత్, రూపాయికి కిలో బియ్యం ఇచ్చింది తమ పార్టీనేని ఆయన గుర్తు చేశారు.

# కాళేశ్వరం అవినీతిలో మొదటి దోషి కేసీఆర్ కుటుంబం

- నాణ్యతాలోపంతోనే మేడిగడ్డ ప్రమాదం
- సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌తో దర్యాప్తునకు డిమాండ్
- కేంద్ర హోంమంత్రి, గవర్నర్, ఈసీ విచారణకు ఆదేశించాలని వినతి
- కేటీఆర్, హరీశ్‌రావు తమతో కలిసి మేడిగడ్డకు రావాలని సవాల్
- నిప్పులు చెరిగిన తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- టీఆర్‌ఎస్‌కు ప్రతిబంధకంగా మారనున్న మేడిగడ్డ ఘటన
- ట్విట్టర్ వేదికగా సీఎం కేసీఆర్‌పై మాజీ ఎంపీ పొన్నం విమర్శలు



హైదరాబాద్,విశాలభారతి:

తెలంగాణాలో మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజ్ పిల్లర్ కుంగిపోయిన ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగమైన లక్ష్మీ బ్యారేజ్ వద్ద పిల్లర్ కుంగిపోవడానికి కారణం కేసీఆర్ కుటుంబమేనని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిలో మొదటి దోషి కేసీఆర్ కుటుంబం అని విమర్శించారు. నాణ్యతా లోపంతోనే మేడిగడ్డ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.1 లక్ష కోట్లను కేసీఆర్, కాంట్రాక్టర్లు దోచుకున్నారని రేవంత్ ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగడంపై సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌తో దర్యాప్తు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని వెల్లడించారు. మేడిగడ్డ ఘటనపై కేంద్ర హోంమంత్రి, గవర్నర్, ఈసీ విచారణకు ఆదేశించాలని కోరారు. మేడిగడ్డకు వెళ్లేందుకు ఈసీకి లేఖ రాస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కేటీఆర్, హరీశ్ రావు కూడా తమతో కలిసి మేడిగడ్డకు రావాలని డిమాండ్ చేశారు.

వచ్చే నెలలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని తపిస్తున్న బీఆర్ఎస్‌కు ఈ ప్రాజెక్టు కుంగుబాటు ఓ ప్రతిబంధకంగా మారనుంది. దాదాపు లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని చూపించి ఎన్నికలకు వెళ్తున్న అధికార పార్టీకి ఇప్పుడు అదే సమస్యగా మారనుందని నిపుణులు అంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలున్నాయని, కమిషన్ల కోసమే దానిని నిర్మించారంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలకు బలం చేకూర్చేలా గత రాత్రి కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజీ పిల్లర్ కుంగిపోయింది. ఇప్పుడిది ప్రతిపక్షాలకు ప్రచారం అస్త్రంగా మారింది.

కాళేశ్వరంలో నాణ్యత ఎక్కడుంది?మరోవైపు కాంగ్రెస్ నేత, కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ట్విట్టర్ వేదికగా సీఎం కేసీఆర్‌పై విమర్శల వర్షం కురిపించారు. కమీషన్ల కాళేశ్వరంలో లోపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయన్నారు. తన డ్రీమ్ ప్రాజెక్టుగా చెబుతూ ఆగమేఘాల మీద కేసీఆర్ కమీషన్లకు తలుపులు తెరిచి కట్టించిన కాళేశ్వరంలో నాణ్యత ఎక్కడని ప్రశ్నించారు. నాడు ఒక్క వర్షానికే మోటార్లు పడిపోతే నేడు ఏకంగా వంతెనే కుంగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల సొమ్మును కాజేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ ప్రజానీకం క్షమించబోదని పొన్నం హెచ్చరించారు.






## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**మునగాల- విశాల భారతి:** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో రంగురంగుల పూలతో తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ నిర్వహించారు. సద్దుల బతుకమ్మ సందడి అంతా తిరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలు బతుకమ్మలతో ఆడి పాడారు. పోయి రావమ్మ బతుకమ్మ మళ్లీ రావమ్మా బతుకమ్మ అంటూ ఆ గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు.















## పునరాలోచించండి.. పటాన్ చెరు అభ్యర్థిని మార్చండి

### కిషన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్‌ను కలిసిన బీజేపి నేతలు

**పటాన్ చెరువిశాలభారతి :** బీజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ను పటాన్ చెరు నియోజకవర్గ బీజేపి నేతలు కలిశారు. బీజేపి మండల, మున్సిపల్, డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నాయకులు వారిని కలిసి పటాన్ చెరు బిజెపి అసెంబ్లీ అభ్యర్థి ప్రకటనపై పునరాలోచించి అభ్యర్థిని మార్చాలని కోరారు. అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థికి టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్, కార్య వర్గ సభ్యుడు దేవేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, జిల్లా కార్య వర్గ సభ్యుడు మధుకర్ రెడ్డి, పటాన్ చెరు డివిజన్ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, రామచంద్రపురం డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్, భారతి నగర్ డివిజన్ అధ్యక్షుడు మన్నే శ్రీకాంత్, తెల్లాపూర్ మున్సిపల్ అధ్య క్షుడు కోటే శంకర్, జిన్నారం మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్ గౌడ్, గుమ్మడిదల మండల అధ్యక్షుడు యాదగిరి, వివిధ మోర్చాల అధ్యక్షు లు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**చిట్యాల,విశాలభారతి:** నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో సంతోష్ నగర్ నందు 9వ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుత్తా అఖిల అమిత్ రెడ్డి దంపతుల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని ప్రారంభిస్తూ శ్రీ శ్రీశ్రీ కనకదుర్గ దేవి అందరినీ సుఖసంతోషాలతో ఉంచాలని అందరినీ కాపాడాలని కోరుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తున్న సంగం సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు గుండెబోయిన సైదులు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య గోమగడ్డ జలంధర్ రెడ్డి, తెరటిపల్లి హనుమంతు కోనేటి కృష్ణ జగన్ బిక్షం రెడ్డి మెండే సైదులు సంఘం అధ్యక్షుడు శిరబోయిన కృష్ణ కడారి సత్యనారాయణ కొల్లోజు శ్రీనివాస్ రాధారపగిరి కొత్తపెల్లి శ్రీనివాస్ కొత్త పెల్లి నవీన్ కమ్మలపెల్లి సత్యనారాయణ మన్వీత్ రెడ్డి కొత్తూరు రాము నల్ల మల్లేష్ స్వాములు నారగోని శ్రీను కడారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా అమ్మవారి రథోత్సవం



**చిట్యాల,విశాలభారతి:** నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఎనిమిదవ రోజు అమ్మవారు ఆకుపచ్చ రంగు వస్త్రం ధరించి దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారి అలంకరణకు చిట్యాల పద్మశాలి పెద్దలు ఆకుపచ్చ రంగు చీరను సమర్పించారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండ్రాజవరం కు చెందిన రాంబాబు, పోతుల శ్రీనివాసరావు కళాకారుల బృందం ప్రదర్శనలు స్థానికులను ఆకట్టుకున్నాయి. కోలాటం, కళాబృందం, వాయిద్య కళాకారులతో రథోత్సవం పట్టణంలోని ఇరువైపులా సర్వీసు రోడ్డు గుండా సాగింది. రథోత్సవ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ పందిరి గీతా రమేష్, దేవాలయ కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.














# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**బోడుప్పల్, విశాలభారతి:** సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. తంగేడు, గునుగు పువ్వుతో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను తయారు చేసారు. సాయంత్రం మండల కేంద్రమైన మేడిపల్లి. పీర్జాదిగూడ కార్పొరేషన్. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ కాలనీలలో మహిళలు ప్రధాన కూడళ్లలో పేర్చిన బతుకమ్మలను పెట్టి వలయాకారంగా తిరుగుతూ బతుకమ్మ ఆడారు. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. బతుకమ్మ ఆడిన అనంతరం సమీపంలోని చెరువు కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.























# వైభవంగా సద్దుల బతుకమ్మ

విశాల భారతి - అమనగల్లు: ఆమనగల్లు మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచిన బతుకమ్మ పండగను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో ఉంచి,కొత్తబట్టలు ధరించి గౌరమ్మకు మొక్కి..ఆటపాటలతో 'వెళ్లి రావమ్మా 'బతుకమ్మ' అంటూ సాగనంపారు. బతుకమ్మ పాటలతో కొందరు.. డీజే చప్పళ్లతో మరికొందరు ఆడిపాడుతూ మురిసిపోయారు.అనంతరం భారీ ర్యాలీగా సురసముద్రం వద్దకు చేరుకొని బతుకమ్మలను నిమజ్జనం చేసారు.ఈ వేడుకల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు కండె హరిప్రసాద్ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు,కోప్షన్ సభ్యులు మరియు పాపిశెట్టి రాము,పట్టణ ప్రజలు మహిళలు, యువతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.






















# దూసుకెళ్తున్న కాంగ్రెస్


- నియోజకవర్గ ప్రజలే నా కుటుంబ సభ్యులు
- చేరికలతో ఫుల్ అవుతున్న కాంగ్రెస్ పార్టీ
- ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ- విశాల భారతి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ రోజురోజుకు ఖాళీ అవుతున్న పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ పార్టీ ఫుల్ జోష్ లో ముందుకు కొనసాగుతుందని అన్నారు. కోదాడ పట్టణంలోని దేగబాబు ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ నాయకుల చేరిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, డీసీసీబీ మాజీ చైర్మన్ పాండురంగారావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మహబూబ్ జానీ, రాష్ట్ర కార్యదర్శి వేర్నేని బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి, మునగాల, చిలుకూరు, మోతే, నడిగూడెం ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు, సర్పంచులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులకు కాంగ్రెస్ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో చేసిన అభివృద్ధి శూన్యమని పథకాల పేరు మీద కమిషన్లు రాబట్టుకోవడం తప్ప అభివృద్ధి మీద శ్రద్ధ లేదు అని ఎద్దేవా చేశారు. ఎక్కడ చూసినా గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. సమస్యలు అన్ని తీరాలంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఇప్పటివరకు కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఇండ్లే దిక్కు ఐనాయని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుచేసి ప్రతి పేదవాడికి ఆపన్న హస్తము అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. గ్రూప్ 1 పరీక్ష రద్దు అవడం, వాయిదాలు పడటం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్క సమస్యకి పరిష్కారం అవుతాయని అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL PAGE
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily


# నిన్న.. నేడు.. రేపు..

## కండువాలు మార్చేస్తున్న కార్యకర్తలు ● అయోమయంలో రాజకీయ నాయకులు



**షాద్ నగర్, విశాలభారతి:** ఎన్నికలకు గడువు సమీపిస్తుంది. దీంతో పార్టీల నాయకులు విజయం సాధించి తమ సత్తా ఏమిటో చూపించేందుకు సిద్ధమవుతున్నారు. నియోజకవర్గంలో అన్ని పార్టీల నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఒక పార్టీ వారు మరో పార్టీ వారిని తమ పార్టీలో చేర్చుకుంటూ పార్టీని బలోపేతం చేసుకుంటూ తమ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా అంజయ్యయాదవ్, కాంగ్రెస్ అభ్యర్థిగా వీర్లపల్లి శంకర్ లు బరిలో నిలిచారు.బిజెపి, బహుజన సమాజ్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించలేదు. అన్ని పార్టీల నాయకులు నియోజకవర్గంలో పర్యటిస్తూ తమని గెలిపించాలంటూ గ్రామాల్లో ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉంది. ఇక్కడే ఒక సమస్య వచ్చి పడింది. ఆయా పార్టీల నుండి వచ్చి చేరిన కార్యకర్తలు తుదకంటూ పార్టీలోనే ఉంటూ తమ గెలుపుకు కృషి చేస్తారో లేదో అనే బెంగ నాయకులకు పట్టుకుంది. గ్రామాల్లోకి ఏ పార్టీ నాయకుడు వస్తే ఆ పార్టీ కండువా కప్పుకుంటూ కొందరు రోజురోజుకు పార్టీ కండువా మారుస్తూ నాయకుల గుండెల్లో గుబులు రేపుతున్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో వారిని ఏమన్నా అంటే ఓటు వేస్తాడో లేదో అని నాయకులు ఏమనని పరిస్థితి నెలకొంది. చివరకు వాడు ఏ కండువా కప్పుకుంటాడో ఏ పార్టీకి ఓటు వేస్తాడో తెలియక నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఏ ఎన్నికల్లోనైనా ఓటర్లను ఏదో ఒక విధంగా ప్రలోభాలకు గురి చేసి నాయకులు గద్దెనెక్కేవారు, కానీ ప్రస్తుత ఎన్నికల్లో అదే నాయకులకు కొంత మంది ఓటర్లు రోజుకో కండువా మారుస్తూ తమదైన మార్కు రాజకీయం రుచి చూపిస్తున్నారు. రాజకీయాలు నేర్పిన తమకే ఓటర్లు రాజకీయాలు నేర్పుతుండడంతో నాయకులు హౌరా అనుకుంటూ తలలు పట్టుకుంటున్నారు. నాయకులు కూడా ఈ సమయంలోనే ఓటర్లను పట్టించుకుంటారని ఈ అవకాశం దాటితే మమ్మల్ని పట్టించుకుంటారో లేదో అనేది ఓటర్ల మనసులో వున్న అభిప్రాయం.





# అమీన్ పూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## చైర్మెన్ పాండురంగా రెడ్డి అధ్వర్యంలో వేడుకలు ● భారీ సంఖ్యలో హాజరైన మహిళలు

**పటాన్ చెరు-విశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపాలిటీలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు. మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్టపై ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ సతీమణి తుమ్మల సునీత పాండురంగారెడ్డి, కుటుంబ సభ్యులు, స్థానిక మహిళలతో కలిసి 9 రకాల పూలతో బతుకమ్మను తయారుచేసి సంప్రదాయపదంగా పూజలు నిర్వహించారు. అనంతరం నివాస ప్రాంగణంలో, అమీన్ పూర్ పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# ఈ అభ్యర్థి మాకొద్దు.. మార్చండి

## పటాన్ చెరు బీజేపిలో భగ్గుమన్న అసంతృప్తి

## నందీశ్వర్ గౌడ్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న నేతలు



**పటాన్ చెరువిశాలభారతి :** మొదటి విడత జాబితా వెలువడగానే పటాన్ చెరు కమలం పార్టీలో అసంతృప్తి సెగ మొదలయింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీజేపి ఆదివారం విడుదల చేసింది. ఇందులో పటాన్ చెరు అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే టీ. నందీశ్వర్ గౌడ్ పేరును ప్రకటించారు. ఈ క్రమంలో పార్టీ నేతల్లో అసంతృప్తి బగ్గుమంటోంది. నందీశ్వర్ గౌడ్ అభ్యర్థిత్వాన్ని బీజేపి నాయకులు వ్యతిరేకిస్తున్నారు. సమావేశం ఏర్పాటు చేసి అసంతృప్తి వ్యక్తం చేశారు. అభ్యర్థి ప్రకటనపై జాతీయ, రాష్ట్ర పార్టీ పునరాలోచించి అభ్యర్థిని మార్చాలని డిమాండ్ చేశారు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గంలోని 8 మంది మండల, మున్సిపల్, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్టీ ప్రకటించిన బిజెపి అభ్యర్థిపై తామంతా అసంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే, ఎలాంటి కేసులు లేని ప్రజాదరణ ఉన్న అఅభ్యర్థికి సీటు కేటాయిస్తే బాగుంటుందని వారు స్పష్టం చేశారు. పూటకో పార్టీ మారుతూ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తల పట్ల పెత్తనం చెలాయిస్తూ, వారిని ఇబ్బందులకు గురి చేసిన వ్యక్తిని అభ్యర్థిగా ఎలా ప్రకటిస్తారని వారు ప్రశ్నించారు. సర్వేలు నిర్వహించి అందరి అభిప్రాయం తీసుకున్న తర్వాతనే అభ్యర్థులను ప్రకటించాలని, సర్వేలకు సంబంధం లేకుండా ఏ విధంగా నిర్ణయం తీసుకున్నారో తెలపాలని కోరారు. ఈ సమావేశంలో పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ, బీజేపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధుకర్ రెడ్డి, పటాన్ చెరు మండల అధ్యక్షుడు కావలి వీరేశం, పటాన్ చేరు 113 డివిజన్ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, రామచంద్రపురం 112 డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్, భారతి నగర్ 111 డివిజన్ అధ్యక్షుడు మన్నె శ్రీకాంత్, తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు కోటే శంకర్, జిన్నారం మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్ గౌడ్, గుమ్మడిదల మండల అధ్యక్షుడు చింతల యాదగిరి, వివిధ మోర్చాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు ఆరోగ్యం కోసం పూజ

**సికింద్రాబాద్, విశాలభారతి:** శ్రీ ఉప్పలమ్మ దేవాలయంలొ (వెల్ఫర్ సెంటర్ గ్రౌండ్, సీతాఫల్మండి) తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ఆరోగ్యం కుదుటపడాలి అని, త్వరగా విడుదల అయ్యేలా భగవంతుని ని ఆశీర్వాదం కోరుతూ ఆదివారం ఉప్పలమ్మకు సికింద్రాబాద్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వల్లరపు.శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యక పూజలు ని ర్వ హిం చా రు . కా ర్య క్ర మం లో జీవి కృష్ణా, విజయ్,మల్లేష్, వెంకట స్వామి,సుదర్శన్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్,విక్రమ్,రమేష్, ప్రసాద రావు, విజయ్ కుమార్,మురళీ,చంద్ర మోహన్,సురేష్, చందర్ ముదిరాజ్,జయప్రకాష్, సుధాకర్,రాజ్,బలరాజ్, రమేష్, నటరాజ్, శ్రీనివాస్, బాలకృష్ణ పాల్గొన్నారు.



# వైభవంగా సద్దుల బతుకమ్మ గంగమ్మ చెంతకు గౌరమ్మ

నగర్,విశాలభారతి: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మను ఆదివారం వైభవంగా జరుపుకున్నారు.ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగిసాయి. షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో మహిళలు, చిన్నారులు పెద్దఎత్తున పాల్గొని నృత్యాలు చేసారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా పువ్వులను పూజించే పండుగ బతుకమ్మ పండుగ.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ 9వ రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించిన మహిళలు 9 దొంతరలుగా బతుకమ్మను పేర్చి, అంతా ఒకచోట చేరి ఆడి పాడి బతుకమ్మలను గంగమ్మలో నిమజ్జనం చేశారు.ఆపై గౌరమ్మకు నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని మహిళలు అందరూ పంచుకున్నారు



# బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

## అభివృద్ధి చేసిన మంత్రి వేములకే మద్దతుగా ఉంటామన్న నేతలు



**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు సుమారు 40 మంది బిఆర్ఎస్ నాయకుడు రాజాగౌడ్ అధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గున్నీర్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో సీఎం కేసిఆర్ జనరంజక పాలన, సంక్షేమ పథకాలు, కేసిఆర్ సర్కార్ వచ్చిన తర్వాత పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని,మంత్రి వేముల కృషితో బాల్కొండ పల్లెలు ప్రగతి పథంలో నడుస్తున్నాయని అన్నారు. పార్టీలకు,రాజకీయాలకు అతీతంగా అందుతున్న సంక్షేమ పథకాలు,మంత్రి వేముల చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై స్వచ్ఛందంగా వచ్చి బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నామని పార్టీలో చేరిన వారు అన్నారు.గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి కేవలం 9ఏళ్లలో చేసి చూపించిన మంత్రి వేములకు తోడుగా నిలబడేందుకు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## మంత్రి జగదీష్ రెడ్డి నివాసంలో

# ఆడపడుచుల సందడి

### వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేటలోని మంత్రి జగదీశ్ రెడ్డి నివాసంలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మంత్రి సతీమణి గుంటకండ్ల సునీత జగదీశ్ రెడ్డి , బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు ,తోటి మహిళల తో కలిసి స్వయంగా బతుకమ్మను పేర్చారు. ఆ తరువాత పట్టణంలోని విద్యానగర్, రామలింగేశ్వర టెంపుల్, సద్దల చెరువు ట్యాంక్బండ్ వద్ద తోటి మహిళలతో కలిసి ఆమె ఆడిపాడి సందడి చేశారు. మహిళల బతుకమ్మ ఆటాపాటలతో చప్పట్ల మోతలతో భానుపురి పురవీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా సునీత జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ గౌరీ దేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలగాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. తోటి ఆడపడుచులు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జగదీష్ రెడ్డి



**సూర్యాపేట విశాలభారతి:** తెలంగాణకు దసరా ఒక ప్రత్యేకమైన వేడుకని సూర్యాపేట శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు . ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదు అనే స్ఫూర్తితో చెడు మీద మంచి సాధించిన విజయానికి సంకేతంగా విజయదశమి జరుపుకుంటామని పేర్కొన్నారు.దసరా రోజున శుభసూచకంగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన జమ్మిచెట్టుకు పూజలు చేసే సాంప్రదాయం గొప్పదని పేర్కొన్నారు. జమ్మి ఆకును బంగారంలా భావించి పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం దసరా పండుగ ప్రత్యేకత అని మంత్రి చెప్పారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో అనతికాలంలోనే అభివృద్ధిని సాధించి రాష్ట్రాన్ని ముందంజలో నిలిపిన తెలంగాణ పాలన, దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.విజయానికి సంకేతమైన దసరా నాడు తలపెట్టిన కార్యాలన్నీ ఫలించాలని ప్రార్థించారు. విజయ దశమి స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. ఆయురారోగ్యాలు,సిరిసంపదలతో జీవించేలా తెలంగాణ ప్రజలను దీవించాలని కనకదుర్గమ్మ అమ్మవారిని మంత్రి జగదీష్ రెడ్డి ప్రార్థించారు.

# రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన పండుగ బతుకమ్మ

**విశాల భారతి అడ్డగూడూరు:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు . గ్రామ ప్రజలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో ధర్మారం గ్రామ ఆడపడుచులు చాలా ఆనందంగా సంతోషంగా బతుకమ్మ పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని గ్రామ సర్పంచ్ శ్రీలం జ్యోతి రాములు అన్నారు. రంగురంగుల బతుకమ్మలను చూడటానికి గ్రామ ప్రజలు తరలి వచ్చారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
www.vishalabharati.com
epaper:vishalabharati.com
GENERAL PAGE
vishalabharathi Telugu Daily
సోమవారం, 23.10.2023, హైదరాబాద్




# హోర్డింగ్ లు చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఫ్లెక్సీలు చింపితే మీరు అధికారంలోకి రాలేరు**
**ప్రజలే మీకు బుద్ధి చెప్తారు**
**పినపాక నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థిని పాల్వంచ దుర్గ**

**మణుగూరువిశాల భారతి :** 2023 తెలంగాణా సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న తన వాల్ పోస్టర్లను ఫ్లెక్సీలను చింపి కొందరు వ్యక్తులు రాక్షసానందం పొందుతున్నారని పినపాక నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థిని పాల్వంచ దుర్గ అన్నారు. ఫ్లెక్సీలు చింపినంత మాత్రాన ప్రజల నుంచి తమను వేరు చేయలేరని పేర్కొన్నారు . మణుగూరు రథం గుట్ట ఏరియా, సీ ఎస్. పి సెంటర్, సింగరేణి చెక్పోస్ట్ భద్రాచలం క్రాస్ రోడ్, రైల్వే గేట్ వద్ద హోర్డింగ్ లు ఏర్పాటు చేసుకొనుటకు తాను నియోజకవర్గం ఎన్నికల అధికారుల నుండి అనుమతి పొందానని అన్నారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తన ఫ్లెక్సీలను చింపివేసి కొందరు నాయకులు శునకానందం పొందుతున్నారని విమర్శించారు. అవినీతి అక్రమాలు కబ్జాలు దారుణాలు వెలుగు చూస్తున్న పినపాక నియోజకవర్గంలో, ప్రజలు కొత్త వ్యక్తిని సుపరిపాలన కోరుకుంటున్నారని, ఆ దిశగా సాగుతున్న తన పోస్టర్లను చించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో జరుగుతున్న ఇటువంటి పరిణామాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, ప్రజాక్షేత్రంలో మీకు తగిన బుద్ధి చెప్తారని ఆమె హెచ్చరించారు.


Annexure-W
PERMISSION FOR HORDING



# కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు

**బెల్లంపల్లి,విశాలభారతి:** బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ఏ ప్రెసిడెంట్ కొమ్ము రాజన్న పుట్టినరోజు వేడుకలకు హాజరైన, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, నాతరి స్వామి నెన్నెల మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాతరి స్వామి మాట్లాడుతూ కొమ్ము రాజన్న ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయనకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలు మంచి భవిష్యత్తు ఇవ్వాలని, కోరుకుంటూ ఆయన ముందు ముందు ఇంకా కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థాయికి ఎదగాలని మన స్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో, డిసిసి మెంబర్ గట్టు బానేష్, యూత్ కాంగ్రెస్ మండల్ ప్రెసిడెంట్, లావణ్య రమేష్, మోహిత్ ఖాన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధుకర్ రెడ్డి, బాపురెడ్డి, జంగిటి కైలాస్, గోమాస లింగయ్య, ధారావత్ రవీందర్, శివ, తదితరులు పాల్గొన్నారు.



# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి:- ఎస్పీ అపూర్వ రావు

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు**
**జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు - ఎస్పీ**

**విశాలభారతి నల్గొండ:** విజయదశమి పండుగని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి అందరికీ అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని జిల్లా ఎస్పీ కె.అపూర్వ రావు ఐపిఎస్ ఆకాంక్షించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్ డ్ రిజర్వ్ విభాగంలో జిల్లా యస్.పి ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని అన్నారు. పోలీస్ శాఖలో ప్రతి అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఎం.టి. విభాగం వద్ద వాహనాల పూజ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ కె.హనుమంత రావు,నల్గొండ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి,ఏ.ఆర్. డిఎస్పీ శ్రీనివాసులు,రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ సంతోష్,హరిబాబు, ఆర్.యస్.ఐలు కళ్యాణ్ రాజ్,రాజీవ్, రాహుల్,సాయి రామ్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాజీనామాల బాట పడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి**

**కోదాడ విశాల భారతి:** బీఆర్ఎస్ పార్టీ నుండి కోదాడ నియోజకవర్గంలో రోజురోజుకు రాజీనామాల పర్వం కొనసాగుతా ఉంది. నియోజకవర్గ పరిధిలోని అనంతగిరి మండల ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి, తో పాటు పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ కు పంపించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు తమ పనిని సక్రమంగా చేయనీయకుండా స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆటంకాలకు గురి చేస్తున్నాడని తన అరాచకాలు రోజుకు రోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పని చేయాలన్నా తన అనుమతి తీసుకోవాలని చెప్తూ ఆటంకాలను గురి చేస్తున్నాడని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పెడుతున్న ఇబ్బందులను తట్టుకోలేక టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ లపై తమకు నమ్మకం ఉందని ప్రజలకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ పార్టీ మార్గమని ఆలోచించి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. రాజీనామా చేసినవారిలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, బుర్ర నరసింహారెడ్డి, లక్కవరం సర్పంచ్ భూపతి, ఉప సర్పంచ్, బొజ్జగూడెం తండా సర్పంచ్ వెంకటేశ్వర్లు, శాంతినగర్ గ్రామ శాఖ అధ్యక్షురాలు స్వరూప, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా లేగ రామ్మోహన్ రెడ్డి



**దేవరుప్పుల విశాల భారతి:** దేవరుప్పుల బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా లేగా రాంమోహన్ రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి అధ్వర్యంలో దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బాణాసంచా కాల్చి బిజెపి శ్రేణిలు సంబరాలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా దేవరుప్పుల వాస్తవ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డికి పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించినందుకు రాష్ట్ర పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ కుమార్, మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రజల భావోద్వేషాలు తెలుసుకున్న అనుభవం ఉన్న లేగ రామ్మోహన్ గారికి సీటు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. దేవరుప్పుల మండల ప్రధాన కార్యదర్శి కాసాని సత్తన్న యాదవ్, ఉప్పలయ్య, రాజోజు నరసింహ చారి,గోలి ఉప్పల్ రెడ్డి, బస్వా భాస్కర్, గుంటీ అజయ్,కుసుమ భాస్కర్,దొడ్డి రమేష్, దండు రాజు,ఉదయ్,పన్నీరు రాజు,సింహాద్రి గౌడ్,సోమన్న,అవినాష్, తదితరుల పాల్గొన్నారు.



# ఘనంగా బహుజన బతుకమ్మ వేడుకలు

**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేట మున్సిపాలిటీ పరిదిలోని గాంధీనగర్ లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ తమ నివాసంలో వట్టె రేణుక జానయ్య యాదవ్ గారి సమక్షంలో సద్దుల బతుకమ్మను పేర్చి కొబ్బరికాయ కొట్టి డప్పు వాయిద్యాల సందడిలో ఊరేగింపుగా బతుకమ్మను తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే దసరా వేడుకలు ఈసారి బహుజన వేడుకలుగా మారాయని దానికి ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# పీర్జాదీగూడలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను ప్రారంభించిన వజ్రేష్ యాదవ్

మేడిపల్లి,విశాలభారతి: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే కార్యక్రమంలో భాగంగా పీర్జాదీగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ పాదయాత్రను ఆదివారం నాడు పీర్జాదీగూడ లోని శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయం నుండి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందని అన్నారు.మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి బహుమతిగా ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు,కంటెస్టెంట్ కార్పొరేటర్లు,యూత్ కాంగ్రెస్, s.c సెల్ బీసీ సెల్,మహిళా, మైనారిటీ సెల్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవంగా సద్దుల బతుకమ్మ పండుగ

**దేవరుప్పుల - విశాల భారతి: మండలంలోని కడవెండిలో గ్రామంలో ఆడబిడ్డలందరు సద్దుల బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే విధంగా బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకుంటూ తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలను ఆటపాటలతో గొప్పగా గౌరవిస్తాం అని వారు అన్నారు. ఈ సందర్భంగా వారు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై, ఉత్సవాల ముగింపు రోజైన ఈ రోజు సద్దుల బతుకమ్మ తొమ్మిది వ రోజు ఆడబిడ్డలంతా ఆటా పాటలతో, కోలాట చప్పట్లతో కలిసికట్టుగా జరుపుకునే బతుకమ్మ సంబురాలతో, ప్రత్యేక పండుగ శోభ సంతరించుకుంటుందని.. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వ వ్యాప్తంగా చాటుతుందని తెలిపారు.**

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL PAGE
www.vishalabharati.com
epaper:vishalabharati.com
1 ANNIVERSARY
vishalabharathi Telugu Daily






# బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీల ఏర్పాటు

**మేడ్చల్,విశాలభారతి:** వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. ఆదివారం మేడ్చల్ మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందిని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి, బండ మాదారం, డబిల్ పూర్, శ్రీరంగవరం, రాయిలాపూర్, లింగాపూర్, మైసిరెడ్డిపల్లి, కోనాయిపల్లి, నూతన్ కల్ గ్రామాలలో బీఆర్ ఎస్ పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేయడం జరింగిదిని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు విజయానందరెడ్డి, మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదావ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మేడ్చల్ పీఏసీఎస్ ఛైర్మన్ రణదీప్ రెడ్డి, డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, ఉప సర్పంచ్ పెంటమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు గోమారం శ్రీనివాస్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ని సన్మానించిన డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, విశాలభారతి:** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబుకి ఎమ్మెల్యే టికెట్ రావడానికి అన్ని విధాలుగా కృషిచేసిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ని శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ప్రతి కార్యకర్తను కలుపుకొని బిజెపి ఎమ్మెల్యే గా విజయం సాధించాలని పాల్వాయి హరీష్ బాబుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోకన్వీనర్ కొలిపాల కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ, రెబ్బెన మండల అధ్యక్షులు గోలెం తిరుపతి, సంజీవ్ మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో బిజెపి జెండా ఎగురావేస్తాం



## బిజెపి అభ్యర్థి అమురాజుల శ్రీదేవి

**బెల్లంపల్లి,విశాలభారతి:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బెల్లంపల్లిలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే,బిజెపి అభ్యర్థి అమరాజుల శ్రీదేవి అన్నారు.బిజెపి అధిష్టానం తనపై ఎంతో నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతలు అప్పగించి సీటు కేటాయించిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని వర్గాల నాయకులతో ప్రజలతో కలిసి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన అనుభవం తనకు ఉందని,ఆనాటి అభివృద్ధే రాబోయే ఎన్నికల్లో తనకు ప్రజల ఆశీర్వాదాలు అని ఆమే ఆశాభావం వ్యక్తం చేశారు.గత రెండు పర్యాయాలు బెల్లంపల్లి ఎమ్మెల్యేగా పనిచేసిన దుర్గం చిన్నయ్య బెల్లంపల్లిని అభివృద్ధి చేయడంలో ఎంతో అలసత్వం వహించాడనే విషయం ప్రజలు గమనిస్తున్నారని,అందుకే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని ఆమె అన్నారు.ఇకపోతే డబ్బులు సంచులతో ఎన్నికల సమయంలోనే నియోజకవర్గంలో తిరుగుతు పిఏ కనుసన్నులలో నడిచే నాయకుని వల్ల నియోజకవర్గ ప్రజలకు ఒరిగేదేమీ ఉండదని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఎన్నో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా గమనిస్తున్నారని,అందుకే రాబోయే ఎన్నికల్లో ఎవరిని గెలిపించుకోవాలో అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని ఎవరు నడిపిస్తారో వారికే తమ విలువైన ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు,అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాజులాల్ యాదవ్, మండలాల అధ్యక్షులు బైస మల్లేష్,సూరం సంపత్,మహిదర్ గౌడ్,రాజ్ కుమార్,రామన్న యాదవ్,సత్యనారాయణ, ఎరుకల శ్రీనివాస్, బలరాం తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**సైదాపూర్,విశాలభారతి:** మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెన్కేపల్లి సర్పంచ్ కొండ గణేష్ గ్రామాల్లో గ్రామ సర్పంచులు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్ తదితర ఏర్పాట్లు చేశారు. సోమారం గ్రామంలో సర్పంచ్ సుశీల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని మహిళలతో కలిసి సర్పంచ్ సుశీల ఆడిపాడారు.గ్రామ గ్రామాన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తంతోనే అభివృద్ధి సాధ్యం

## మాజీ ఎమ్మెల్యే వేముల

### కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ
### ప్రచారంలో దూసుకుపోతున్న వేముల
### నియోజకవర్గ ప్రజలే నా బలం బలగం - వేముల



**చిట్యాల విశాలభారతి:** హస్తం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం తాళ్ల వెల్లంల,వెంబావి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు వడ్డేపల్లి శ్రీశైలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వేముల మాట్లాడారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో చేసిన అభివృద్ధి శూన్యమని పథకాల పేరు మీద కమిషన్లు రాబట్టుకోవడం తప్ప అభివృద్ధి మీద శ్రద్ధ లేదు అని ఎద్దేవా చేశారు. ఎక్కడ చూసినా గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. సమస్యలు అన్ని తీరాలంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, ఇప్పటివరకు కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఇండ్లే దిక్కు ఐనాయని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుచేసి ప్రతి పేదవాడికి ఆపన్న హస్తము అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు.ప్రతి మహిళ కి బస్సులో ఉచిత ప్రయాణ అవకాశం ఇస్తుందని రైతులకి రుణమాఫీ, రైతు బంధు కౌలు రైతులకు కూడా ఇస్తధి, గ్రూప్ 1 పరీక్ష రద్దు అవడం, వాయిదాలు పడటం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె ప్రతి ఒక్క సమస్యకి పరిష్కారం వస్తదని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని, బ్యాంకుల జాతీయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషిచేయాలని అన్నారు. గ్రామంలో పుట్టి పెరిగి బయట స్థిరపడి మంచి స్థాయిలో ఉన్నా కూడా గ్రామంకు ఏదో ఒక మంచి పని చేయాలని తపనపడేవారు వడ్డేపల్లి శ్రీశైలం అని ఆయన గ్రామానికి చేసిన సేవలు మరువలేని అని అన్నారు. నేరడ గ్రామానికి చెందిన ఎన్నారై దుబ్బాక అమరేందర్ రెడ్డి అమెరికాలో స్థిరపడి కూడా సొంత గ్రామానికి ఏదో చేయాలి గ్రామాన్ని అభివృద్ధి పరచాలని తపనతో ఎప్పుడు ఎల్లవేళల గ్రామం గురించి ఆలోచించేవారని అన్నారు. ఇలాంటివారు గ్రామానికి ఒక్కరు ఉన్న చాలు అన్ని గ్రామాలకు మహర్దశ పడుతుందని అన్నారు. గ్రామంలో అధికార పార్టీకి చెందిన చెందిన 100 మంది కార్యకర్తలు నాయకులు రాజీనామా చేసి వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేరిన వారిలో ముఖ్యులు మాజీ సర్పంచ్ వడ్డేపల్లి శ్రీశైలం సర్పంచ్ జనగాం రవీందర్, ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య, వెంబావి గ్రామ సర్పంచ్ అద్దేల నర్సిరెడ్డి, అద్దెల లింగారెడ్డి, ఓర్సు శ్రీరాములు రూపని వెంకటయ్యలు ఉన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై దుబ్బాక అమరేందర్ రెడ్డి, కాటం వెంకటేశం, గుడిపాటి లక్ష్మీనరసింహ, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేశం ఏనుగు రఘుమారెడ్డి నీలకంఠం నరేష్, మెట్టు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నూతనకల్- విశాల భారతి:** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో రంగురంగుల పూలతో తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ పండుగ ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకతగా ఉంటుంది. చివరి రోజు ఆదివారం సద్దుల బతుకమ్మ సందడి అంతా తిరోక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలు బతుకమ్మను ఆడారు. పోయి రావమ్మ బతుకమ్మ మళ్లీ రావమ్మా బతుకమ్మ అంటూ ఆ గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు. అనంతరం వాయనాలు పుచ్చుకుంటూ సద్దుల బతుకమ్మను మహిళలు ఆడపడుచు ఘనంగా జరుపుకున్నారు.



## భాజపా భద్రాచలం అభ్యర్థిగా కుంజా ధర్మా

**భద్రాచలం- విశాల భారతి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం బీజేపీ అభ్యర్థిగా మాజీ జెడ్పీటీసీ, దివంగత కుంజా సత్యవతి భర్త కుంజా ధర్మా పేరు ఖరారైంది.ఆదివారం బీజేపీ విడుదల చేసిన జాబితాలో ఆయన పేరు వుంది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా 2009లో విజయం సాధించిన ఆయన భార్య కుంజా సత్య వతి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. ఆమెకు సీటు ఖాయం అనుకుంటున్న సమయంలో ఆమె మృతి చెందారు. ఆమె మరణంతో ధర్మాను అభ్యర్థిగా ప్రకటించారు.సీపీఎం పార్టీ లో రాజకీయ ప్రయాణం ప్రారంభించిన ధర్మా ఆ పార్టీలో పలు కీలక పదవులు నిర్వర్తించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో, ప్రస్తుతం బీజేపీలో వున్నారు. కుంజా ధర్మా వయస్సు 58ఏళ్లు. ఇంటర్ మీడియట్ వరకు చదివిన ఆయన 1980 నుంచి 94 వరకు సీపీఎం అనుబంధ సంఘాలైన ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐల్లో పనిచేశారు. 1994 నుంచి 2000 ఏడాది వరకు ఆల్ ఇండియా అగ్రికల్చర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, 2001 దుమ్ముగూడెం జెడ్పీటీ సీగా, 2006 నుంచి 2008 వరకు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారు.



# చెడుపై సాధించిన విజయమే విజయదశమి

- రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి
- జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్
- ప్రెసిడెంట్, పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట, విశాలభారతి:** చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి దినమని జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక కళ్యాణం కొరకు ఆనాడు శ్రీరాముడు రావణుడిపై యుద్ధం చేసి విజయం సాధించిన దానికి సంకేతంగానే ప్రజలందరూ విజయదశమి జరుపుకోవడం చరిత్ర ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అదే రోజు పాండవులు జమ్మి చెట్టు మీద ఉంచిన ఆయుధాలకు ఆయుధపూజ నిర్వహించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుందని చెప్పుకొచ్చారు. ఇంతటి చరిత్ర కలిగిన విజయదశమిని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు

# ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు



**భద్రాచలం, విశాలభారతి:** కొమరం భీమ్ చిత్రపటానికి పులమాల వేసి నివాళులు అర్పించినా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళా నాయకురాలు కుంజా రమాదేవి భద్రాచలం లో కొమరం భీమ్ జయంతి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు,తెలంగాణ సాయుధ పోరాట యోధులు కొమరం భీమ్ ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలుకా,సంకేపల్లి గ్రామంలో 1901 సంవత్సరం అక్టోబర్ 22 చిన్నుసోంభాయి దంపతులకు జన్మించాడు అని (జల్ జంగిల్ జమీన్) (నీరు అడవినేల) సర్వహక్కులు ఆదివాసీలకే చెందాలని నినాదిస్తు నిజాం నియంతృత్వ పరిపాలనకు,పాశవిక దుశ్చర్యలకు యెదురొడ్డి ప్రాణాలు కోల్పోవడం జరిగిందనీ,తన చివరి వరకు ఆదివాసీలుకు స్వయంరాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేసారని గుర్తు చేసారు. తెలంగాణ రాష్ట్రం లో పోడు సాగుచేసుకుంటున్నా పోడు సాగుధారులందరికి పోడు హక్కు పాత్రలు యివ్వాలని పోడు సాగుధారులందరికి పై అటవీ అధికారులు బానాయించిన కేసులు రద్దు చేయలని,రాజకీయాల్లో కుడా ఆదివాసీ లకు తగు ప్రధాన్యత యివ్వాలని డిమాండ్ చేసారు.కొమరం భీమ్ పోరాట పంధాను నేడు ఉన్నా యువత పుణికిపుచ్చుకోవాలనీ కుంజా రమాదేవి అన్నారు.ఈ కార్యక్రమం లో శీలం దుర్గ, కమల, రామాలక్ష్మి, లక్ష్మి, లత, వేణు ఆదినారాయణ, సంపత్, రాజు, నరేష్,సీతారాములు తదితరుల పాల్గొన్నారు

# మేడ్చల్ లో కాంగ్రెస్ జండా ఎగరడం ఖాయం

## నక్క మల్లికార్జున్



**మేడ్చల్ విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జండా ఎగరడం ఖాయమని మేడ్చల్ మండల ప్రముఖ న్యాయవాది నక్క మల్లికార్జున్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కనుకగా అందిస్తాము అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఇటీవల తోటకూర వజ్రష్ యాదవ్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా పూడూరు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం వజ్రేష్ యాదవ్ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నక్క మల్లికార్జున్ మాట్లాడుతూ వజ్రేష్ యాదవ్ గెలుపునకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. పేదోడికి అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని గతంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు, దళితులకు ఇండ్ల స్థలాలు, అసైన్డ్ భూములు పంపిణీ చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని తిరిగి లాక్కుంటుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జీ.అనంత్ రెడ్డి,కుమార్ యాదవ్, మండల అశోక్ గౌడ్, వర్గంటి కిషోర్ పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.